# 3. వినాయకచవితి

Name - 

4వ తరగతి
విషయం:-తెలుగు

## I. కింది పేరాలను చదవండి.

భారతదేశంలో జరుపుకొనే ముఖ్యమైన పండుగల్లో వినాయకుని పుట్టిన రోజైన వినాయకచవితి ఒకటి. దీన్నే 'వినాయకచతుర్థి' లేదా 'గణేశ చతుర్థి' అని కూడా అంటారు. ఈ పండుగ భాద్రపదమాస శుక్లపక్ష చతుర్థినాడు వస్తుంది.

వినాయకుని పుట్టుకకు ఒక కథ ఉంది. పూర్వం గజాసురుడనే రాక్షసుడు ఉండేవాడు. దేవతల కోరిక మేరకు పరమశివుడు గజాసురుణ్ణి సంహరించి కైలాసానికి తిరిగి వస్తున్నాడు. పార్వతీదేవికి ఈ శుభవార్త తెలిసింది. శివుడు వచ్చేలోగా స్నానం చేయాలనుకొంది. తను స్నానం చేస్తున్నప్పుడు గుమ్మం దగ్గర కాపలాగా ఎవరినైనా ఉంచాలనుకొంది. వెంటనే నలుగుపిండితో బాలుని బొమ్మ చేసి, దానికి జీవం పోసింది. ఆ బాలుడెంతో ముద్దుగా ఉన్నాడు. ఆ బాలుణ్ణి ఎత్తుకొని పార్వతీదేవి కాసేపు ముద్దాడింది. "పుత్రా! నేను స్నానం చేయడానికి వెళుతున్నాను. ఎవ్వరినీ లోపలికి రానివ్వకుండా కాపలా ఉండు" అని చెప్పి వెళ్ళింది పార్వతీదేవి.



**కింది ప్రశ్నలను చదివి, సరియైన సమాధానమును క్లిక్ చేసి గుర్తించండి.**

**1.వినాయకచవితి ఎవరి పుట్టినరోజున జరుపుకుంటాము?**

పార్వతీదేవి పరమశివుడు వినాయకుడు

**2.వినాయకచవితి ఏ మాసంలో వస్తుంది?**

ఆశ్వయుజ మాసంలో భాద్రపద మాసంలో మాఘ మాసంలో

**3.గజాసురుడనే............ఉండేవాడు.**

రాక్షసుడు మానవుడు దేవుడు

**4.గజాసురుణ్ణి సంహరించినది ఎవరు?**

పార్వతీదేవి పరమశివుడు వినాయకుడు

**5.నలుగు పిండితో బొమ్మ చేసి,దానికి జీవం పోసినది ఎవరు?**

పార్వతీదేవి పరమశివుడు గజాసురుడు